# చిన్నకథ

ఇది బొత్తిగా చిన్న కథేం కాదు

ఆ కట్టేసిన కుళాయి దగ్గర కూర్చుని ధారాపాతంగా ఏడుస్తూన్న పధ్నాలుగేళ్ళ కుర్రాడ్ని ఇంట్లోకి పిలిచి - వాడి కథ అడిగినప్పుడు వాడు చెప్పిందొక చిన్న కథ వాడి పేరు చిన్న కనక వాడి కథంతా ఒక చిన్న కథ.

* * *

వాడి పేరు చిన్న పాతిక మైళ్ళ దూరంలో ఏదో పల్లెటూరు నుండి పట్నం వాడొచ్చారు. తల్లి లేదు. సవతి తల్లి పెంపకం. తండ్రి వృత్తి దారి దోపిడి. చిన్నని వృత్తిలో తర్ఫీదు చెయ్యడానికి పదేళ్ళప్పటి నుండి తనతో సాయం తీసి కేళ్ళేవాడట. కానీ చిన్న దారేపోయేవాళ్ళకే సాయం అయాడు కానీ, దారి దోపిడికి సాయం కాలేకపోయాడు ఈ సంగతి సవతి తల్లికి తెలిసి ఆ యిల్లాలు చాలా బాధించింది పిల్లాన్ని. చావగొట్టేదిట.

"ఊళ్ళో బిచ్చం అడుక్కో. అడివిలో కర్రపుల్లలు, కాయగూరలు పట్టుకురా. అదయినా చేసి ఏదో తెచ్చుకో ఏం తెస్తు కుంటే అదే తింటావు ఏం లేకపోతే పస్తులుంటావు" అని బోధపడే భాషలో కొడుక్కి వచ్చచెప్పిందిట.

పరేనని తలూపాడు చిన్న.

చిన్నకి దారి దోపిడీకలంటే అడుక్కో వడమే సుఖమనిపించింది. ఎందుకంటే, వాడి గుండెలో చిన్న కోరిక వుండి పోయిందిట. చదువుకోవడం! చదువుకుని గొప్పవాడు కావడం. గొప్పవాడై తన వూళ్ళో చదువు చెప్పే బడి పంతులంత గొప్పవాడు కావడం!

బిచ్చం నెపంతో ఈ కోరిక తీర్చుకునే అవకాశం కలిగింది చిన్నకు. పగలంతా దొంగ చాటుగా బడికి పోయేవాడు. పక్క వాడి పలక, బలపాలు వాడుకునేవాడు. కాకపోతే ఇసకలో అక్షరాలు దిద్దుకునే వాడు.

అయ్యవారు వీడి అవస్థ చూసి జాలి పడేనాకా అలా సాగించిన తరవాత అయ్యవారు వీడి అవస్థ చూసి జాలిపడి, వాడి కొక పాత పుస్తకం, పలక, బలపం యిప్పించారు హాయిగా చదువుకుని బడి విడిచిం తరువాత బిచ్చానికి బయలుదేరి చీకటి పడేవేళకి చేతులూపుకుని ఇంటికి పోయేవాడు.

"ఏం తేలేదేం?" అని అడిగితే "ఎవరూ వెయ్యలే" దని సగం విజం చెప్పేవాడు "అయితే అలా పడివావు" అని కసురుకుంటే అలాగే సుఖంగా పడి అభోజనం నిద్రపోయేవాడు,

రావిశాస్త్రి

మర్నాడు పొద్దున్న జోలి పట్టుకుని బడికి తయారు.

అలా కొన్ని నెలలు మాత్రం గడిపారట.

కానీ ఒక దుర్ముహూర్తాన తండ్రికి పట్టుబడిపోయాడు బడిలో అంతే! అతగాడు బడినుండి గుడిసె దాకా పందిని ఈడిచినట్టు వీధిలో బర బరా ఈడుచుకెళ్ళాడు చిన్నిగ్ని, గుడిసెకి తీసుకెళ్ళి ఒళ్ళంతా తట్లుదేరిపోయినట్లు బాదాడు. భార్య కూడా ఏదో కాస్త మొగుడికి చెయ్యి సాయం చేసింది పాపం ఇంకా వాడి వీపు మీద తొడపిద తట్లు కనిపిస్తున్నాయి. నాకు చూపించి మళ్లా ఏడిచాడు.

అలా వాడ్ని చావగొట్టి తిండి తిప్పలు లేకుండా కాళ్ళు చేతులు కట్టేసి నాలుగు రోజులు పడేసి "మరి చదవను" అని మరిడమ్మ మీద ప్రమాణం చేసిందాకా గంజి పోసారు కారట.

పోసింతరవాత తాగేసి తిన్నగా అయ్యవారి ఇంటికెళ్ళి జరిగిన సంగతంతా చెప్పుకుని ఏడిచాడు చిన్న అప్పుడు అయ్యవారు చిన్నకొక చిన్న వుపాయం చెప్పారు

పట్నంలో బీదళ్ళకి ఊరికే చదువు చెప్పే బళ్ళు వున్నాయని, అతను అక్కడ చదవుకుని ఇంతవాడయాడవీ ఏదయినా పని చేసుకోవాలన్నా చేతుల నిండా పట్నంలో పని దొరుకుతుందనీ-వయసుకి తగ్గ పనే దొరుకుతుందనీ అందువల్ల వెంటనే పట్నం పారిపొమ్మనీ సలహా యిచ్చారతను,

అది బావుందనిపించింది చిన్నకి. ఇక్కడ తల్లిదండ్రుల బాధ తప్పుతుంది. హాయిగా చదువుకోవటం కూడా జరుగుతుందని సంబరపడ్డాడు.

ఒక లక్ష్మివారం వేకువజామున-అడవి కర్రలు పట్నంలో అమ్మడానికి ఆ వూరి నుండి బయలుదేరిన ముఠాతో జారుకుని చేరుకున్నాడిక్కడికి

* * *

'మరి ఏడుపెందుకు?' అడిగాన్నేను.

"పని దొరకలేదు, చదువూ దొరకలేదు" అన్నాడు.

"అయితే మీ వూరు పోతావా?"

"ఆఁ. ఇదుగో ఈ ఎదురు మర్రిచెట్టు దగ్గరే మా వూరి జనంతో విడిపోయాను. ఎంత చూసినా ఒక్కడూ కనిపించలేదు' అన్నాడు ఏడుపు మొహం పెట్టి.

"మా యింట్లో వుండిపోతావా?" అనడిగాను.

అది విని వాడి ముఖం అన్నంతలో మహా వికసించిపోయింది.

* * *

అలా వుండిపోయాడు మా యింట్లో చిన్న.

ప్రతి క్షణం, ప్రతిక్షణం చదువు! అంత చిన్న వయసులో, అంత ప్రతికూలమైన వాతావరణంలో చిన్నకి చదువుమీద ఎందుకు యిలా యింత శ్రద్ధ పట్టిందో నాకు బోధపడలేదు. అక్షరం ముక్క కని



ంపటం తడవు ఆవురావురుమని మీద
పడేవాడు అన్ని బాషలకీ ఎగబడేవాడు
అనుక్షణం అదే ధ్యాసలో వుండేవాడు.

పోతే యింట్లో చెప్పిన పని నిమషాల
మీద చేసుకుపోయేవాడు కూడా! చాలా
త్రంగా చేసేవాడు వాడి చదువు మీద
ఆసక్తిని చూసి ఎక్కువ పనులేవీ పురమా
యించేది కాదు అమ్మ రోజుకొకమారు
బజారుకు మాత్రం వెళ్ళి కూరగాయలు
తెచ్చేవాడు పల్లెటూరివాడేమో, కూర
గాయల ఎంపిక మహా ఘనంగా చేస్తాడని
మా అమ్మ ప్రత్యేకించి వాడ్ని బజారుకి
పంపించేది మిగతా సమయమంతా చదువు,
చదువు! చదువు! వాడ్ని చూసి మా తమ్ముళ్లు
సిగ్గు తెచ్చుకున్నారు

మా అమ్మకి వాడు లేనిదే క్షణం
తోచదు.

నాన్నగారు ఇంటి కొచ్చిన ప్రతివాళ్ళ
తోనూ చిన్న' గూర్చి చెప్పి ముచ్చటపడి
పోతూంటే, విన్నవాళ్ళు కూడా విస్తుపోయే

వారు.

మాతోనే భోజనం చేసేవాడు. ఎప్పు డైనా సినిమాకి బయల్దేరితే మాతో వచ్చే వాడు. బడికి మాతోనే మా కార్లోనే వెళ్ళి వచ్చేవాడు. గాని మాకంటే ఆలస్యంగా నిద్రపోయేవాడు చదువుకుని మాకంటే ముందుగా నిద్రలేచేవాడు చదువుకని!- అందువల్ల వాడికోసం వేరుగా గదికూడా కొన్నాళ్ళకి ఏర్పాటు చేశారు నాన్నగారు,

పాంబీచి ఇసక దిమ్మలమీద కూర్చుని పసిపిల్లలు ఐస్‌క్రీమ్ తినేంత ప్రియంగా, ఆదరా బాదరాగా, అవిరామంగా చదువు కునేవాడు. మరో ఘడియకి ఐస్‌క్రీం కరిగి నీరై పోతుందేమో, తన భాగ్యం కొల్ల గొట్ట బడుతుందేమో అన్నంత ఆత్రుత కనపరిచేవాడు చిన్న.

* * *

స్టీల్ ప్లేంటు గొడవలు జరుగుతున్న రోజులు

దగ్గర్లో దుకాణాలన్నీ మూసేసినందు వల్ల పాపం పెద్దబజారుకెళ్ళాడేమో చాలా ఆలస్యంగా తిరిగొచ్చాడు చిన్న. పొద్దు పోయింది. దీపాలుకూడా పెట్టేశారు.ఎందు కింత ఆలస్యమైందా అని కంగారుపడు తూండగా తిరిగొచ్చాడు జుత్తు చెరి, బట్టలు నలిగి, ముఖం మ్లానంగా-అస్తవ్య స్తంగా వుంది వాలకం.

"ఏం అలా వున్నావు?" నేనడిగాను.

జవాబివ్వకుండా మౌనంగా తన గది లోకి పోయాడు. నేను అర్థంకాక అమ్మ వైపు చూశాను. అమ్మ ఆలోచించి ఓరు నవ్వు నవ్వింది.

వాళ్ళ వూరివాళ్ళు కనిపించివుంటారు" అంది అమ్మ.

"అయితే?"

"చిన్న పిల్లాడు కదరా? తనవాళ్ళ మీదికి ధ్యాస మళ్ళిందేమో పోనీలే వాడ్ని మరేం ప్రశ్నలు వెయ్యక," అని, చిన్న తెచ్చిన కూరగాయల సంచితో లోప లికి పోయింది

"నాకు భయం వేసింది! వెళ్ళిపోవా లనుందా చిన్నకి?'

చిన్న పోతే ఇల్లంతా చిన్నబోతుంది!

ఆ రాత్రి భోజనం చెయ్యకుండానే నిద్రపోయాడు చిన్న! చదువుకున్నట్టు కూడా కనిపించలేదు.

మర్నాడు లాలనగా చేరబిలిచి "మీ వూరు పోతావా?' అని అమ్మ అడిగితే, తలమీద నిప్పులవానకురిసినంత భయంతో మంచుగడ్డ నగిలినంత ఉనికిపాటుతో అడ్డంగా వూపాడు తల!

"మరెందుకలా వున్నావు? మీ వూరి వాళ్ళు కనిపించారా?" అడిగాను.

"ఔను." అన్నట్టు తలూపాడు.

"పోనీ ఒకమారు వెళ్ళి తిరిగొస్తావా"" అమ్మ అడిగింది

మళ్లా ఇందాకట్లాగా తల వూపి, హిస్టి రిక్‌గా "నన్నెక్కడికీ పంపేయ్యకండి. నేనెక్కడికిపోను. నేను పోను.' అంటూ భోరుమని ఏడిచేసాను చిన్న.

అప్పటి నుండీ బజారుకు పంపడం మానేసాము

* * *

మరో నాలుగైదు రోజుల్లో తిరిగేశాడు చిన్న. వాడి చదువు, వ్యవహారాలు ఎప్పట్లాగా సాగిపోతున్నాయి నా మనసులో వాన వెలిసినంతయింది.

* * *

మరోమారు పెన్ను కొనమని మళ్ళా పెద్దబజారుకే పంపవలసి వచ్చింది వాడ్ని. పది నిమిషాల్లో రమ్మని రెట్టించి చెప్పి పంపాను ఎందుకో ముందు సంకోచించాడు వెళ్ళడానికి గానీ నా అవసరం చూసి తప్పనిసరిగా బయలుదేరాడు.

తిరిగి రాబోయే సరికి రాత్రి తొమ్మిది దాటి పోయింది,

నేను ముందు కంగారు పడ్డాను, ఏం జరిగిందోనని.

నాన్నగారు కూడా వూర్లో లేరు. కేంపు వెళ్ళారు. పొద్దుట వెళ్ళినవాడు రాత్రి దాకా రాకపోయే సరికి పోలీసు రిపోర్టు ఇవ్వాలనుకుని బయలు దేరుతుండగా తిరిగొచ్చాడు చిన్న.

ఈ రోజు కూడా వాడి వాలకం ఇంతకు ముందుకంటే భీభత్సంగా వుంది. బట్టలు చిరిగిపోయి, ఒళ్ళంతా మట్టి కొట్టుకు పోయింది. నోటిలోంచి రక్తం పెదాల మీద నుండి జీరకట్టి ఎండిపోయింది.

నాకు భయం వేసింది.

"ఏమైయిందిరా?" అన్నాను ఎదురు వెళ్ళి

చాలా హడావుడిగా, కంగారుగా, అతికని చిరునవ్వుతో ఆందోళన దాచే ప్రయత్నం సహజత్వంకోసం చేసి. 'కారు కింద పడ్డాను బతికి బయట పడ్డాను' అని చెప్పాడు

పరధ్యానంగా ఎప్పుడూ రోడ్ల మీద నడవడు చిన్న, గాని ఆ రోజున ఏమయింది వాడికి?

"పెన్ను కోసం మీరిచ్చిన పదిరూపాయల నోటు ఎటో తుళ్ళి పోయి పోయింది." అడక్కుండానే చెప్పాడు.

చక్కటి శీలము విలువ నెఱిగించుటయే విద్య యొక్క ప్రధానోద్దేశ్యము"

—స్పెన్సర్.

"సరిలే. ఫరవాలేదు. నువ్వు పోయి అన్నం తిను." అన్నాను.

ఆకలిగా లేదు. అంటూ తిన్నగా వాడి గదిలోకి పోయి తలుపు గెడపెట్టుకున్నాడు. వెళ్ళి తలుపు దగ్గర నిలబడ్డాను. వెక్కి వెక్కి ఏడవడం వినిపించింది బైటికి.

మళ్ళా ఎవరో తన వూరి వాళ్ళు బజార్లో కనిపించి వుంటారు వాడికి. ఆలోచనలు అటు పోయాయేమో! అందుకే పాపం కారు గుద్దేసింది లేకపోతే అలా జరగదు. పాపం, ఏడుస్తున్నాడని జాలే

పెంది. మాకు చేతనైన ఊహాగానాలు మేము చేసి, ఇక వాడ్ని చచ్చినా ఎలాంటి పరిస్థితుల్లోనూ బైటకి పంపరాదని తీర్మా నించుకున్నాం.

* * *

ఆ రోజే రాత్రి పదకొండు కాబో తోంది.

అందరూ నిద్రపోతున్నారు,

తలుపుతీసిన అలికిడికి కిందికి చూశాను. నా గదిలో లైటు చూసి గభాల్న చిన్న లోపనికి తిరిగి పోబోయేడు. గానీ, ఏమను కున్నాడో, తిన్నగా వరండాలో కూజా వంపుకొని మంచినీళ్ళు తాగి—ఆక్కణ్ణించి మెట్లెక్కి మేడమీదికి రాసాగాడు.

వాడు చేరుకునే లోపున నా ఆలోచన మళ్ళా నన్ను కంగారు పెట్టాయి. వాడి గది తలుపు తెరిచి, లైటు చూడగానే తలుపు మూసేయడంలో ఏదో రహస్యం వుందని పించింది. మా మనసులు కష్ట పెట్టకుండా వుండేందుకు చెప్పా చెయ్యకుండా ఉడాయించే ప్రయ త్నంలో వున్నాడేమో అనిపించింది.గదిలో కొచ్చాడు చిన్న.

"ఇంకాచదువుకుంటున్నారన్నయ్యా?" ఏదో చెప్పబోయి, మరేవో అడిగినట్టు అప సవ్యంగా ధ్వనించింది వాడి కంఠం.


"ఔను నువ్వేం చేస్తున్నావు?" అన్నాను.

"నిద్రపోతున్నాను. దాహం వేస్తే లేచాను." అన్నాడు గానీ వాడి ముఖంలో నిద్రలక్షణాలే లేవు. నాకు నవ్వు వచ్చింది. దూరంగా ఉన్న బల్ల నా కుర్చీకి దగ్గరగా లాక్కుని కూచున్నాడు. ఒక ఘడియ అసందర్భంగా ఏవేవో మాటలు కల్పించు కుని మాట్లాడాడు. తర్వాత హఠాత్తుగా మౌనం వహించాడు. నేను చదువు తున్నట్టు నటించాను. వాడి ముఖంలోకి గమనిస్తూనే వున్నాను. చాలా నిర్వేదంతో అనేకమైన ఆలోచనల తాకిడికి తట్టుకో లేకపోతోంది ఆ లేత మొగం. గట్టిగా పెదోక్కలు తీసుకునే ధైర్యం చాలడం లేదు వాడి వయసుకి. చాలా మౌనమైన బాధతో సెలవుకోరే వేడికోలు స్పష్టంగా కనిపిస్తోంది. నా మనసెంతో ఆర్ద్రమైంది గానీ అప్పుడు వాడ్ని కదిపితే భోరుమని ఏడుస్తాడు. నాకు తెలుసు. అలా ఏడిస్తే నేను భరించలేను. ఏశ్వకుండా నన్ను దగా చేసి వెళ్ళిపోయినా భరిస్తానుగానీ ఏడిస్తే భరించడం కష్టం.

చిట్టచివరికి ఏం నిర్ణయించుకున్నాడో, తెచ్చికోలు అవులింతతో లేచి నిలబడి "ఇంకనేను నిద్రపోతాను, మీరు కూడా నిద్రపోరాదూ?" అన్నాడు.

"ఔను చిన్నా, నా క్కూడా నిద్ర వస్తోంది." అని అనగానే.

"ఐతే నిద్రపొండి. చదవకండి" అని రెట్టించాడు. నేను లేచి మంచం వద్దకు నడచాను. వాడు బయటికి వెళుతూ "తలుపు దగ్గరకు చేరవెయ్యనా?" అని అడిగాడు.




"అలాగే లైటు కూడా ఆర్పేయరా చిన్నా!" అని చెప్పాను.

లైటు ఆర్పాడు ఇప్పుడు వాడు నిల్చున్న చోటు, కింది గదిలోని లైటు పడుతోంది. వాడు కనిపిస్తున్నాడు. తలుపు వేస్తున్నట్టే వేస్తూ "వెళతాను, ఉదయమే లేవాలి" అని సందర్భంలేని గొణుగుడుతో అక్కడ టేబులు మీద వున్న తాళాల గుత్తి మీద చెయ్యివేసాడు. చీకటిలో నేను వాడికి కనిపించకపోయినా వాడిమీద వెలుతురు వున్న సంగతి కూడా గమనించలేనంత పసితనం!

తాళాలు దొరక పుచ్చుకున్నాడు.

ఖాయంగా వీడు వెళ్ళిపోతున్నాడు. మరి సందేహంలేదు.

తాళాలు తీసి పెరటి గుమ్మంగుండా పారిపోయే ప్రయత్నం!

చివరంటా ఈ తంతు చూడాలనిపించింది నాకు

క్రిందికి వెళ్ళిపోయాడు చిన్న.

నాకు అనుమానం రాకుండా వుండేందుకు ముందువాడి గదిలోనికెళ్ళి తలుపులు వేసుకున్నాడు. ఒక గంట గడిచింది. నేను నిద్రపోకుండా చూస్తున్నాను. సరిగ్గా నేననుకున్నట్టే అతి నెమ్మదిగా తన గది లోపలి గడియతీసి, బైటికొచ్చాడు. చుట్టూ ఒక మారు చూసి పెరటివైపు నడవ సాగాడు.

మహాభి నిష్క్రమణం!

చిన్నగాడు మరి మా యింటికి రాడు!

ఆరునెలలు మా తలలో నాలికలా మెదిలినవాడు. మళ్ళా కనిపించకుండా

వెళ్ళిపోతున్నాడు. ఏ దారి దోపిడీగానో తయారౌతాడా? తీరని కోరికతో పిచ్చివాడే అయిపోతాడా?

వెళ్ళిపోతున్న చిన్నకి ఒక పార్టింగ్ కిక్ తో వీడుకోలు చెప్పి, పెరటి తలుపు మళ్ళాగడియ వేసేయడం కోసం లేచి కిందికి వెళ్లాను.

పెరట్లో దృశ్యం చూడగానే కళ్ళు బైర్లు కమ్మాయి

అప్పటికే చిన్న తలుపులు తీశాడు. పెరట్లోనుండి ఒక మోటు మనిషి దూకుడుగా లోపలి కొచ్చాడు. ఇద్దరూ ఏవో గుసగుసలాడుకున్నారు. నేను కలగంటున్నాననిపించింది. ఆశ్చర్యంతో ఒకక్షణం అలా స్థాణువై పోయాను. ఈ లోపున వాళ్ళిద్దరూ హఠాత్తుగా వచ్చి, చీకట్లోవున్న నన్ను దాటుకుని నాన్నగారి గదిలోకి తోవ తీశారు,

ఎవడా మనిషి?

ఎవడా చిన్న!

నే నెవర్ని?

అసలు నేను చూస్తున్నదేమిటి?

నిర్ధారించుకునే వ్యవధి లేకుండా నాన్నగారి గదిలోని ఐరన్ సేఫ్ కిర్రుమనడం చెవిని పడింది. [నాకు అర్థమైపోయింది. మరోక్షణం వ్యర్థపుచ్చకుండా పరిగెడుతూ, బిగ్గరగా "దొంగ, దొంగ" అని అరుస్తూ గదివైపు పరిగెత్తాను. దొంగ నన్ను తోసుకుని మెరుపులాగా పారిపోయాడు. నేను పడ్డాను. అంతకంటే మరుగ్గా చిన్న అదెలాగే జారుకుని, వాడి గదిలోకిపోయి తలుపులు మూసేసుకున్నాడు.

ఇంట్లోని వాళ్ళంతా లేచిపోయారు నా అరుపులకి.

"ఏం జరిగిందని" అడిగింది అమ్మ.

నాకేం చెప్పాలో తోచలేదు. చిన్న ఇలాంటి వాడని చెప్తే నాకు పిచ్చెక్కిందనో, కలగన్నాననో అనుకుంటుంది అమ్మ. అనుకుని దొంగరావడం కూడా నమ్మదేమో! అందుకని చిన్నని మినహాయించి మిగతావైనం చెప్పాను. పెరటి తలుపు తాళాలు వెయ్యడం మరిచిపోయినందువల్ల ఈ అనర్థం జరిగిందని అంతా అనుకున్నారు. అంతే అన్నాను నేను కూడా. సొమ్ము పోలేదు. అంతా భద్రంగానే వుంది. ఈమారు చాలా జాగ్రత్తగా అన్ని తలుపులూ తాళాలువేసి నిద్రపోయేసరికి మరో గంట పట్టింది. అందరూ ఎవరి పక్కలు వాళ్లు చేరుకున్నారు.

నాకు మాత్రం నిద్రపట్టలేదు.

చిన్న సంగతేదో చివరి దాకా చూడాలి.

వాడ్ని మరో అరక్షణమైనా ఇంట్లో ఉండనీయరాదని, చాలా దృఢంగా నిశ్చయించుకుని—వాడి గది సమీపించాను. అప్పటికంతా మిగతావారు నిద్రలో పడిపోయారు.

వాడి గది తలుపు తట్టాను. అలా తట్టిన చాలా సేపటికిగానీ తెరవ లేదు. తెరుస్తూ నిద్ర కళ్ళు నులుముతూ "ఎవరు?" అని నన్ను చూసి, "ఏం

"అన్నయ్యా?" అని చాలా సాదుగా అడిగిన చిన్నని చూసి, గుండెలు బాదేసుకున్నాను సగర్వంగా! హుమ్మ! గుండెలు తీసిన బంటుకాదూ?

"ఒక్కసారి మేడమీదికి రా!" అని పిలిచాను.

"ఎందుకు?" అన్నాడు.

"చెప్తానుగాని, రా." కాస్త కటువుతనం అనుకోకుండా వచ్చింది నా కంఠంలో. అది గమనించాడేమో, మరో మాట లేకుండా నాతో మేడమీదికొచ్చాడు. భద్రంగా నా గదితలుపులు మూసేసి వాడ్ని కూర్చోబెట్టి అడిగాను, సంగతి చెప్పమని.

"ఏం సంగతి?" అన్నాడు అత్యమాయకంగా!

ఛెళ్ళుమని చెంపకాయ కొట్టాను.

"చెప్పు! ఇప్పుడు నీ నిద్రమత్తు వదిలిందనుకుంటాను. జరిగిందంతా చూశాను. తాళాలు తీసుకెళ్ళి తలుపులు తీసి వాడినెవడ్నో గదిలోకి జొరపెట్టేవరకూ చూశాను. ఇంక మరి నాటకాలాడితే చర్మం వలిచేస్తాను. చెప్పు. ఎవడువాడు? నువ్వెవడివి? ఎందుకింత నాటకం ఆడావు నువ్వు? వెళ్ళిపోయే ముందు నిజం చెప్పు. మేం నీకు చేసిన మేలుకి, ఆదరణకి ముందు కృతజ్ఞతగా ఈ ఒక్క నిజం చెప్పు." ఇంకా నా వాక్యం పూర్తి కాకుండానే చిన్న బావురుమని ఏడుపు లంకించుకున్నాడు.

"అన్నయ్యా!" అంటూ నా పాదాల మీద పడిపోయాడు డ్రమెటిక్‌గా.

"ఇంట్లోనుండి తరిమేయకండి!" అని గట్టిగా ఏడవసాగాడు. నాకు చిరాకేసింది.

"నోరుముయ్. అరవకు. అరిస్తే ఇంట్లోవాళ్ళు లేస్తారు. వాళ్ళకి ఈ సంగతి తెలిస్తే గుండె పగిలి చస్తారు. ముందు నువ్వు ఇన్నాళ్లూ ఆడిన నాటకానికి కీలకం చెప్పు," అన్నాను వాడి భుజాలు పట్టి కసిగా గుంజుతూ.

"నాటకమే!" ఒప్పుకున్నాడు. "గానీ అంతా కాదన్నయ్యా! అంతా నిజం! ఒక్కటే అబద్ధం! మా వూరు పై వూరు, పల్లెటూరు అన్నాను. గానీ కాదు. ఈ వూరే!"

నేను చెవులప్పగించి వినసాగాను.

"నాన్న దొంగ! అమ్మ సవతితల్లి. నాకు చదువిష్టం. నాన్న దొంగతనంలో దించబోయి, నేను పనికిరాకపోవడంతో

---

ఒకామె 3 రోజుల్లో కారు డ్రైవింగ్ నేర్చుకొనేందుకు వెళ్ళింది. మూడోరోజు "నాకంతా వొచ్చేసింది!" అని మొదలుపెట్టింది.

"అమ్మా మరో 3 గంటలు నేను చెప్పవలసి ఉన్నది. మీకు డ్రైవింగ్ వొచ్చేసిందంటున్నారు కనుక, యీ మూడు గంటల్లోనూ ఇన్స్యూరెన్సు క్లెయిమ్స్ ఫారాలు ఎలా? నింపాలో చెపుతాను!" అన్నాడు శిక్షకుడు!

నాకు ఈ పద్ధతి చెప్పాడు. మీ యిల్లు చూపి, ఇక్కడ ఏదో ఒకలాగ ఆశ్రయం సంపాదించి మీ నమ్మకం పొంది మీ యింట్లో వుండిపోయినట్టే వుండిపోయి - బాగా అమిరిపోయిన తరువాత అవకాశం చూసి, తనకు తలుపులు తీసి పెట్ట మన్నాడు. తనొచ్చి తన పని చేసుకుపోతా నన్నాడు. ఇది ఎంత కత్తిమీది సాము లాంటిదైనా నేను ఒప్పుకున్నాను.అందుకు కారణం ఒకటే! నేను అప్పటికి మా అమ్మా నాన్నల పోరు తప్పించుకోగలను. తప్పించుకుని, మీదయ సంపాదించి చదువు కోగలను.తలుపులు తీసిపెట్టడమనే మాట, తరవాత విషయం! అందుకని సరేనని బయ ల్దేరాను. మీకు ఆ రోజు చెప్పిన పల్లెటూరి కథ అంతా మా నాన్నే నాకు నేర్పాడు. మీ రందరూ మంచివారని, జాలిగుండెవాళ్ళని తెలిసి; ఈ జాలికథ అల్లి నాచేత అప్ప జెప్పించాడు.

"గానీ తీరా మీ యింటికి వచ్చిన తరవాత నే నెందుకొచ్చానో, అంటే మా నాన్న ఎందుకు పంపాడో మరిచిపోయాను. హఠాత్తుగా ఒకరోజు బజార్లో నన్ను పట్టుకున్నాడు నాన్న. జ్ఞాపకం చేశాడు. ఆ రాత్రికి తలుపులు తియ్యమన్నాడు. నా వల్ల కాదని ఎంత చెప్పినా వినిపించుకో లేదు. అప్పటికి సరే అనేసి తప్పించు కొచ్చేసి, మరి అటువైపే వెళ్ళడం మానే గాను....

"గానీ ఈ రోజు మళ్ళా వాడికి దొరికి పోయాను. రాత్రికి తలుపులు తియ్యక పోనే తనే రేపుదయం ఇక్కడికి వచ్చి మీతో చెప్పేస్తానని భయపెట్టాడు. నాకు నిజంగానే భయం వేసింది. మీ అందరి మనసుల్లో నాకున్న మంచిచోటు పోగొట్టు కున్నంత కష్టం అనిపించింది. అంతకంటే మీతోనే అసలు విషయం చెప్పేయడం నయమనిపించింది, జరిగిదంతా చెప్పి నన్ను క్షమించమని అడిగి, మా నాన్న విషయం కనిపెట్టి వుండమంటామను కున్నాను. గానీ ధైర్యం చాలలేదు.

---

"మానవునిలోనున్న నిగూఢమైన మంచి తనమును వెదికి దీయుటయే విద్య యొక్క ముఖ్యోద్దేశ్యము మానవత్వము కన్న గొప్పదైన పుస్తకము లేదు."

మహాత్మా గాంధీ.

---

ఇందాక మీ గదిలోకొచ్చి చాలాసేపు గుంజాటన పడ్డాను. గానీ నాకు నోరాడ లేదు. కిందికి వెళ్ళిపోయాను. మరి నాకు గడువులేదు. తలుపులు తియ్యకతప్పదు. లేకపోతే యముడిలాగా వచ్చి, నాకూ మీకూ నచ్చని నిజం చెప్పేస్తాడు మా నాన్న. తలుపులు తీస్తే మీ సంపదలో మా నాన్న పట్టుకుపోయేది, సముద్రంలో నీటిబొట్టు. గానీ తలుపులు తియ్యకపోతే నా సంపదనంతా కొల్లకొట్టుకుపోతాడు తెల్లవారేసరికి. అందుకని చివరికి తలుపులే

తీశాను. తప్పా? నన్ను క్షమించండి అన్నయ్యా;....''

ఏడుస్తున్న చిన్న మాటలు నమ్మాలో మానాలో నాకు తోచలేదు. గానీ ఏమైనా సరే—మొదట్లో వస్తూ ఎంత కథ చెప్పాడు కాదూ? ఇది కూడా అలాంటిదే మరో కథ ఎందుకు కాకూడదు? నమ్మడం నాకే మాత్రమూ ఇష్టపడలేదు. అందువల్ల వీలుపడలేదు.

మరోమాట లేకుండా బైటికి వెళ్ళమన్నాను.

''వెళ్ళను. ఆ నరకంలోకి మళ్ళీ వెళ్ళను. నన్ను చంపేయండి. లేదా పోలీసులకి చెప్పండి. జైలుకి పంపించి శిక్ష వేయించండి. గానీ ఇక్కడనుండి తోలేకయకండి. మా కొంపకి పోయి చదువు, సంస్కారం లేక దొంగని, రౌడీవాడ్ని అయిపోవడంకన్నా ఇక్కడే మీ పాదాల దగ్గర చచ్చిపోతాను,'' అని వాడు ఏడుస్తూంటే నాకు జాలి వెయ్యలేదు. ఎంత గొప్ప నటుడు అనిపించింది. మనసులో జుగుప్స రేగింది కూడా!

అలాగే కుళ్ళిపోయి ఏడుస్తూన్నవాడ్ని బలవంతంగా రెక్కపట్టుకుని కిందికి తీసుకువెళ్ళి తలుపులు తీసి బైటికి నెట్టాను. ఏడుస్తూనే వున్నాడు వాడు.

''మీ వూరు పారిపోయే ప్రయత్నంలో వున్నావని ఇంట్లో అందరూ అనుకుంటున్నారు. అలాగే పారిపోయావనుకుంటారు. ఇంకెప్పుడు ఈ ఛాయలకి మరి రాకు. మాకు ఈ పాటి సాయం చెయ్యి. నిన్నటి దాకా మేము అభిమానిస్తున్న చిన్నని; నువ్వు రేపు తిరిగొచ్చి చంపేయకు. వాడ్ని కనీసం మాజ్ఞాపకాల్లోనైనా కలకాలం మంచి వాడిగా, అమాయకుడిగా, అభాగ్యుడిగా, ప్రయోజకుడిగా బ్రతకనీ!'' అని తలుపులు మూసేశాను...

మనసు తేలికగా లేదు.

నా గదిలోనికెళ్ళి మరొక్క మారు గదికిటికీలో నుండి రోడ్డుమీదికి చూశాను...

అక్కడే ఏడుస్తున్నాడు రోడ్డుమీద!...

దీప స్తంభం వెనక అంతవరకూ దాగి వున్న ఇందాకటి దొంగ, ఇప్పుడు రోడ్డు మీది కొచ్చి-విసురుగా చిన్నని సమీపించి, ''ఎరా పుండా కోరు నాయాలా! తలుపులు తీస్తానని రమ్మనమని చెప్పి, తీరా వస్తే ఇంట్లో వాళ్ళకి నా మీద ఉసి గొలుపుతావా? పీయమ్మ....'' అంటూ చేతిలోని కర్రతో బాదబాద సాగాడు.

అరుద్దామనుకుంటుంటే నాకు నోరాడలేదు, అరిపోయి!

'ఏయ్! ఒరేయ్!....ఎవడది?'' అరిచాను చివరికి! చాలా బిగ్గరగా అరిచినా వినిపించుకోకుండా వాడు అలాగే బాదసాగాడు. చిన్నబావు కేకలు పెడుతున్నాడు.

నేను హడావుడిగా పరుగెత్తుకెళ్ళి తలుపులు తీసి రోడ్డు మీదికెళ్ళాను. దొంగ పారిపోయాడు!

చిన్న పోయాడు! చనిపోయాడు!! *